# ప్రతి రైతుకు
# రుణమాఫీ అందేలా కట్టుదిట్టమైన చర్యలు



9లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం ,19, జులై 2024 9 పేజీలు

# రైతు సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా
# తెలంగాణ రాష్ట్రం




సీఎం చేతులమీదుగా జరిగిన రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ

5లో..

సుల్తానాబాద్ జూలై 18 (ప్రజా జ్యోతి) రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయం నుంచి శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రి వర్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు.

# మంత్రుల పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు

**మంత్రుల పర్యటన నేపథ్యంలో రామగుండం పోలీస్ కమీషనర్‌తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



సుల్తానాబాద్ జూలై 18 (ప్రజా జ్యోతి) నేడు పెద్దపల్లి జిల్లాలోని ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో జరగనున్న మంత్రుల పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండలంలోని కొలనూరు, కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి, కాల్వ శ్రీరాంపూర్ గ్రామాలలో మంత్రుల పర్యటన సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, డీసీపీ ఎం.చేతనతో కలిసి పరిశీలించారు.

8లో..

# పట్టుపురుగుల పెంపకంలో సాంకేతిక యాజమాన్య పద్ధతులు పాటించాలి





● ములుగు సైంటిస్ట్ డాక్టర్ వినోద్ కుమార్

**జమ్మికుంట, జూలై18( ప్రజా జ్యోతి):** పట్టు పురుగుల పెంపకంలో సాంకేతిక యాజమాన్య పద్ధతులు పాటించి మంచి లాభాలు పొందవచ్చని పట్టు పరిశ్రమ శాఖ ములుగు సైంటిస్ట్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. గురువారం హుజరాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో పట్టుపురుగుల కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు సాగు చేస్తున్న రైతులను వివరాలను తెలుసుకున్నారు. పురుగుల పెంపకంలో రైతులకు పలు సాంకేతిక అంశాలను తెలియజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరువులు వేసే విధానం, రూట్ రాట్ వేరు కుళ్ళు, తుక్రా వ్యాధి నివారణ పై రైతులకు అవగాహన కల్పించారు. పట్టుపురుగుల పెంపకంలో అవసరమైన సాంకేతిక యాజమాన్య పద్ధతులు పాటించడం లేదని, దీనివల్ల పట్టు పురుగులకు పాలు కారు రోగం, సున్నపుకట్టు, ప్లాచరీ (సచ్చు రోగం), పెబ్రిన్ మొదలగు వ్యాధుల ద్వారానే కాకుండా ఊజీ ఈగ తాకిడి వల్ల కూడా రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని తెలిపారు. దీంతో పంట నష్టం సుమారు 15-20 శాతం వరకు ఉంటుందన్నారు. ఊజీ తాకిడి వానకాలం, చలికాలంలో ఎక్కువగా ఉంటుందన్నారు. ఊజీ ఈగ వల్ల ఏర్పడే నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని దాని నియంత్రణ చర్యలు పాటించాలన్నారు. ఊజీ ఈగలు తన జీవిత చక్రంలోని లార్వాదశలను పట్టు పురుగులను ఆశించి అందులోని వివిధ కణజాలలను ఆహారంగా తీసుకుంటాయన్నారు. దాన్ని చొచ్చుకొని బయటకు వచ్చి కోశస్థ దశలుగా మారి మళ్లా పెద్ద పురుగులుగా మార్పు చెందుతాయన్నారు. ఇవి మొట్టమొదటగా మన దేశంలో 1980లో కర్ణాటక రాష్ట్రంలో కనబడినాయన్నారు. తర్వాత ఇతర రాష్ట్రాలకు వ్యాపించాయని, దీనివల్ల చాలామంది రైతులు నష్టపోతున్నారన్నారు. నియంత్రణ, యాజమాన్య పద్ధతులు ఊజీ ఈగ తాకిడి నియంత్రణ పద్ధతులను ఉపయోగించి సమగ్ర యాజమాన్యం ద్వారా నిర్మూలించవచ్చున్నారు. పెంపకపు గదిలోను, పరిసరంలోనూ చిన్న చిన్న రంధ్రాలను సిమెంట్‌తో పూడ్చాలన్నారు. ఊజీ బారిన పడిన 5వ దశ పట్టుపురుగులు లేదా 2 రోజుల ముందుగానే గూళ్లు అల్లుతాయని, వీటిని ముందుగానే గుర్తించి వేడి నీటిలో వేసి చంపాలన్నారు. పట్టు పురుగుల పెంపకం గదిలోనూ, పట్టు గూళ్ల విక్రయ కేంద్రంలోనూ, పట్టుగుడ్ల ఉత్పత్తి కేంద్రాల్లోనూ కిందపడిన ఊజీ ఈగలను ఎప్పటికప్పుడు ఏరి కాల్చివేయాలన్నారు. పట్టు పురుగుల పెంపకం గదికి నైలాన్ వలను అన్నివైపులా అమర్చాలన్నారు. మల్బరీ ఆకును పెంపకం గదిలోకి వెళ్లే దారిలో ముందు ఒక చిన్న గదిని నైలాన్ వలలో ఏర్పాటు చేయాలన్నారు. మల్బరీ ఆకులను నేరుగా తోసుకురాకుండా, మొదట ఉండే గదిలో ఈగలు లేని నిర్ధారించుకున్న తర్వాతే తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అధికారి డాక్టర్ గుండి రాఘవేందర్, హుజురాబాద్ డివిజన్ పట్టు పరిశ్రమ అధికారి మహమ్మద్ రషీద్, రైతులు గోపగోని ప్రవీణ్, సురకంటి స్వామిరెడ్డి, నర్రా స్వామిరెడ్డి, నిమ్మల స్వామిరెడ్డి, అరుణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నందిరెడ్డి, బేతి గోపాల్ రెడ్డి, బద్దం రాజేశ్వర్ రెడ్డి, గొడిశాల శ్రీనివాస్, బొక్కల వేణు, సమ్మయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ భూమిని కాపాడండి

గాంధీ చౌరస్తాలో నిరసన తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**జమ్మికుంట, జూలై18( ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణ నడిబొడ్డున సర్వేనెంబర్ 629లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీన పరచుకొని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో దళిత సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు.. గురువారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు రేణిగుంట్ల సాగర్ ఆధ్వర్యంలో పలువురు దళిత నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 629లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు వ్యక్తి తన కబ్జాల ఉంచుకొని ఈ స్థలం నాదే అంటూ అతనే కోర్టుకు వెళ్లడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. కోట్ల రూపాయల విలువైన స్థలం గత 30 సంవత్సరాలుగా ఒక వ్యక్తి తన ఆధీనంలో ఉంచుకుంటే సంబంధిత రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. ఒక నిరుపేద వ్యక్తి 60 గజాల నివేషణ స్థలం కొరకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన కనికరించని అధికారులు కోట్ల రూపాయల విలువైన భూమి ఒక ప్రైవేటు వ్యక్తి ఆక్రమించుకొని ఆ భూమి నాదే అంటూ తన ఆధీనంలో ఉంచుకుంటే ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు. ఈ విషయమై గతంలో జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆ ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు ఆ వ్యక్తికి తొత్తులుగా మారి సహకరించడం సిగ్గుచేటని ఆయన అన్నారు. గతంలో అధికార పార్టీలో ఉన్న నాయకులు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న నాయకులు ఇదే భూమిపై మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని గగ్గోలు పెట్టిన నాయకులు ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదో ప్రజలకు చెప్పాలని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు అందరు కలిసి ఆ ప్రైవేట్ వ్యక్తి పై విచారణ జరిపి కోట్లాది రూపాయల భూమి కాపాడాలని సాగర్ డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులు స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నట్లయితే దళిత సంఘాల ఆధ్వర్యంలో నివేషణ స్థలాల కొరకు గుడిసెలు వేసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై త్వరలోనే కలెక్టర్ ను కలిసి ప్రభుత్వ భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేస్తామని,అధికారులు కాపాడకపోతే ఆ భూమిని కాపాడే వరకు మా పోరాటం ఆపకుండా ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. కొంతమంది రెవెన్యూ అధికారుల అండదండలతోనే ఈ తతంగం నడిచిందని వెంటనే ఆ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని ఆ స్థానంలో బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జమ్మికుంట మండల అధ్యక్షుడు రాచపల్లి సాగర్, మారేపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ రాష్ట్ర నాయకులు పర్లపల్లి తిరుపతి, కండె మహేందర్, జూపాక సమ్మయ్య, శివ, మైస సాంబయ్య పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారావు

**కోరుట్ల జులై 18 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని 15,వ వార్డులో గురువారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కౌన్సిలర్ ఆడెపు కమల మధు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, దండవేని వెంకట్, ఆకుల స్వామి, భూమేష్, వార్డు మహిళలు పాల్గొన్నారు.



# శాశ్వత రక్త దాతకు శతమానం భవతి

**అన్ని వేళలా సత్తా చాటుతున్న యువ కెరటాలు.**

**కోరుట్ల జులై 18 (ప్రజాజ్యోతి)**



కోరుట్ల కు చెందిన యువకుడు అబ్దుల్ ఫహీం ఆరోగ్య పరిస్థితి క్షిణించడం తో జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు ఓ పాజిటివ్ రక్తం ఎక్కించాలని కొరగా రోగి తల్లి కోరుట్ల కు చెందిన మొహమ్మద్ చాంద్ (జహంగీర్) సీనియర్ జర్నలిస్ట్ అధ్యక్షులు ముస్లిం వెల్ఫర్ సంగం కోరుట్ల కు సహాయం కొరగా వెంటనే తన మిత్రుడు అయినా జగిత్యాల జిల్లా సమాజిక కార్యకర్త జగిత్యాల జిల్లా ప్రాణ దాతల సమూహం అడ్మిన్ రియాజుద్దీన్ కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి తన మిత్రుడు నూకపెల్లి కి చెందిన శాశ్వతా రక్త దాత ప్రవీణ్ కుమార్ కు సమాచారం ఇవ్వగా వెంటనే వర్షం లో సైతం నూకపల్లి నుండి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చి రక్త దానం చెయ్యడం జరిగింది. రక్త దానం చేసిన ప్రవీణ్ ని రోగి బంధువులు మరియు మేఘా లెన్స్ వరల్డ్ అప్టికల్ షాప్ మిత్రులు తదితరులు అభినందించారు.

# పెద్దెల్లిని పరామర్శించిన ఎంపి ,ఎమ్మెల్యే

**గోదావరిఖని , జులై 18 (ప్రజాజ్యోతి)**



ఇటీవల మాతృవియోగం చెందిన పి సీ సీ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్ ను పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పరామర్శించారు. గురువారం గోదావరిఖని కృష్ణానగర్ లోని ప్రకాష్ నివాసంలో రామగుండం కార్పోరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని, ప్రకాష్ కుటుంబ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాతృమూర్తి మధునమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రకాష్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు .వారి వెంట కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తఫా,నాయకులు గట్ల రమేష్, రాజేష్, దీటి బాలరాజు, రమేష్ ఉన్నారు.

# రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయం

**- టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి**

**కోరుట్ల జులై 18 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలోని అన్నదాతలకు ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీని అమలు చేయడం సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయమని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మే 06,2022 నాడు వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపడంతో 47 లక్షల మంది రైతులను సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రుణ విముక్తులను చేయడానికి నిశ్చయించడం చారిత్రక నిర్ణయమని తెలిపారు. తొమ్మిదిన్నర బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయిపోయిందనీ, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు అస్సలు సహకరించకపోయినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకు ందన్నారు. రుణ మాఫీ ప్రక్రియను పూర్తి చేసి దేశానికి వెన్నెముక అయిన అన్నదాతల కళ్ళల్లో ఆనందం చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారనీ, ఈ సాహసోపేత నిర్ణయానికి రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడేందుకు సిద్ధంగా ఉండాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి పిలుపునిచ్చారు.



# రుణమాఫీతో రైతు వేదికలో మండల రైతన్నల సంబరాలు

## కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రైతన్నలకు రుణమాఫీ

**ముత్తారం జూలై ,18 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో లక్ష రూపాయలు రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. గురువారం రోజున రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి లాంఛనంగా ప్రారంభిస్తున్న కార్యక్రమాన్ని దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రుణమాఫీ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తో కాంగ్రెస్ నాయకులు మండల కార్యకర్తలు, రైతులు భారీ ఎత్తున రైతు వేదికకు తరలివచ్చారు రుణమాఫీ చేసే విధానం గురించి ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ఆనాడు మేనిఫెస్టో చైర్మన్గా శ్రీధర్ బాబు రైతు రుణమాఫీని ఏకకాలం మాఫీ చేసే కార్యక్రమాన్ని మేనిఫెస్టోలో పొందుపరిచి ఈనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు.



ఇక ముందు రానున్న రోజుల్లో ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా మంత్రి శ్రీధర్ బాబు సహాయంతో చేస్తామని తెలిపారు బృహత్తర కార్యక్రమాన్ని అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి వ్యవసాయ శాఖ మంత్రికి మంత్రి శ్రీధర్ బాబుకు మండల రైతుల తరఫున కృతజ్ఞత అభివందనాన్ని తెలిపారు. 12 డిసెంబర్, 2018 నుండి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలకి ఈ మాపి వర్తిస్తుందని ప్రభుత్వ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ ఏ ఈ ఓ లు శ్రీలేఖ సాగర్ హారిక కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే “కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం






## అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

## సరైన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

## సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

**తంగళ్ళపల్లి జులై 18 (ప్రజా జ్యోతి)**

నేరాల నియంత్రణనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుంది అని అందులో భాగంగానే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డెర, దొమ్మరి వాడాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించామని డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మట్లాడుతు.. ప్రజల రక్షణ, ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పట్టణ, గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగా చేయలనే ఉద్దేశ్యంతోనే ఈ యొక్క కార్యక్రమ%శీ% నిర్వహించడం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలలచే విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందని, యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో గంజాయి కి సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ వారికి అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 15 ద్విచక్ర వాహనాలు, సీజ్ చేయడం జరిగిందని, సబంధించిన వాహన దారులకు సరైన పత్రలు చూపించి వాహనాలు తీసుకవేళ్ళవచ్చున్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతామన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సి.ఐ మొగిలి, ఎస్.ఐ లు సుధాకర్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ సంబరాలలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల జులై 18 (ప్రజాజ్యోతి)**

శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రూపాయల మేర రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టిందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఇందులో భాగంగా గురువారం లక్ష రూపాయల వరకు రైతుల ఖాతాలో నగదు జమ చేసిన సందర్భంగా కోరుట్ల మండలం ఐలాపూర్ క్లస్టర్ లో జరిగిన సంబరాల కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తుందని అన్నారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయలు రుణం మొత్తం కూడా మాఫీ చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలేటి మహిపాల్ రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కృష్ణారెడ్డి, శశిధర్ రెడ్డి, నాయిని సురేష్, ముక్కెర లింబాద్రి, బొంబాయి రమేష్ తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# వ్యవసాయం మన సంస్కృతి లో భాగం

## ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి : జులై 18 ( ప్రజాజ్యోతి ) :**



జగిత్యాల జిల్లాలోని మల్యాల రోడ్డు లోని ఆల్ఫోర్స్ ( ఎన్ ఎస్ వి ) స్కూల్ లో గురువారం రోజున విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా వ్యవసాయం గురుంచి రైతులను అడిగి తెలుసుకున్నారని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయం మన సంస్కృతి లో భాగమని ఒక నిర్దిష్టమైన పద్ధతిలో మొక్కలను, జంతువులను పెంచి, పోషించి తద్వారా ఆహారాన్ని, మేత, నార, ఇంధనాన్ని ఉత్పత్తి చేయుటాన్ని వ్యవసాయం అంటారని,ప్రపంచవ్యాప్త సామాజిక ఆర్థిక ప్రగతిలో వ్యవసాయభివృద్ధి ఒక కీలకాంశం అని,ప్రపంచం లోని శ్రామికులలో 42% మంది వ్యవసాయ రంగములో పనిచేస్తున్నారని,అందుచేత వ్యవసాయం, ప్రపంచం లోనే అధిక శాతం ప్రజల వృత్తి అయిందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆల్ఫోర్స్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికునికి గాయాలు

**జమ్మికుంట, జూలై 18( ప్రజా జ్యోతి):** తాటిచెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడగా గీత కార్మికినికి గాయాలైన సంఘటన ఇల్లంద కుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసేడు గ్రామానికి చెందిన నాగపూరి సంతోష్ గౌడ్ రోజు వారి కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు నుండి కల్లు తీసే క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలయ్యాయి... గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా సంతోష్ గౌడ్ ని చికిత్స నిమిత్తం జమ్మికుంట లోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స నిర్వహించారు.. ఈ సందర్భంగా సిరిసేడు గౌడ సంఘం అధ్యక్షుడు దేశిని మల్లయ్య మాట్లాడుతూ కుల వృత్తి నే నమ్ముకొని కల్లు గీస్తూ జీవనం సాగిస్తున్న నాగపూరి సంతోష్ గౌడ్ ప్రమాదవశాస్తూ తాటి చెట్టు పై నుండి కిందపడి వెన్నుముక కు,కాలు తొంటి బాగాన తీవ్ర గాయాలు అయ్యాయని వైద్య ఖర్చుల నిమిత్తం, కుటుంబ పోషణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అతనికి ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు.





# తనుగుల రైతువేదిక లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**జమ్మికుంట, జూలై18( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం రైతులకు 2లక్షల రుణమాఫీ ని హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రివర్గం,అధికార యంత్రాంగం తో కలిసి గురువారం రైతులకు రుణమాఫీ అమలు చేశారు...రాష్ట్రంలోని అన్ని మండలాల రైతు వేదికల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సందర్భంగా జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామ రైతువేదిక వద్ద కాంగ్రెస్ నాయకులు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్ పంపిణీ చేసి, టపాసులు కాల్చి, రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఒక్కసారి మాట ఇస్తే మాట తప్పరు తెలంగాణ రాష్ట్రం కోసం మాటిచ్చారు మాట నిలుపుకున్నారని, రైతులకు రుణమాఫీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి మాట నిలుపుకున్నారని అన్నారు. రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ రెడ్డి రైతులను రాజును చేసి రైతులకు ఆనందం చూడాలని



ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ శ్రీకారం చుట్టారని అందులో మొదటి విడతగా గురువారం లక్ష రూపాయల రుణమాఫీకి చేశారని, ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు... ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ అధికారులు కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి,రామస్వామి,పరశురాం, సుంకరి రమేష్, పుల్లూరి సదానందం, పర్లపల్లి నాగరాజు, రజనీకాంత్, పూసాల శ్రీనివాస్, జక్కే సమ్మయ్య ,జక్కే అశోక్, రవి, పైడిపల్లి వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి..ఎమ్మార్వోకు వినతి పత్రం

- **తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం**

జమ్మికుంట, జూలై18( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో సర్వేనెంబర్ 629 లో ఉన్న 6 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి నిలువ నీడలేని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని జమ్మికుంట తహశీల్దార్ కి వినతి పత్రం అందించినట్లు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ రాచపల్లి సాగర్ తెలిపారు...ఈ సందర్భంగా రాచపల్లి సాగర్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని సర్వే నెంబర్ 629లో ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు వ్యక్తి ఆక్రమించుకొని కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా తిరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైపోతున్న ఇటు రెవెన్యూ అధికారులు గానీ అటు మున్సిపల్ అధికారులు కానీ పట్టించుకోకపోవడం విడ్డురంగా ఉందని సాగర్ అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి సర్వేనెంబర్ 629 లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడకపోతే ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారుల వరకు తీసుకువెళ్తామని ప్రభుత్వ స్థలాన్ని కాపాడే వరకు మా పోరాటం కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ భూములు కాపాడాలని లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ



ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న ప్రైవేట్ వ్యక్తికి మద్దతు తెలుపుతున్న నాయకుల,అధికారుల బండారం కూడా త్వరలోనే బయట పెడతామని అతనికి సహకరిస్తున్న అధికారులు కూడా రేపు ప్రజలకు సమాధానం చెప్పాలని సాగర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, శనిగరపు తరుణ్, రాచపల్లి వంశీ, రాచపల్లి రజిని కుమార్, ముంజాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ట్రో కళాశాలలో మెహేంది పేస్ట్ వేడుకలు

**కోరుట్ల జూలై 18 (ప్రజాజ్యోతి)**

స్థానిక మాస్టర్ జూనియర్ కళాశాలలో ఆషాడ మాసం సందర్భంగా విద్యార్థులకు మెహేంది వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలలో మన సంస్కృతి ప్రతిబించేలా గోరింటాకుతో అందంగా ఒకరికొకరు అలంకరించుకున్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో నిర్వహించుకునే మెహంది వేడుకలు మన సంస్కృతిని మన ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి అని తెలిపారు




# పేద ప్రజలకు సేవ,సహాయం చేయాలని ఉద్దేశంతో "గామా"చారిటబుల్ ట్రస్ట్

**మండల ట్రస్ట్ కోఆర్డినేటర్ ఏక్ సతీష్**

**ముత్తారం జూలై,18 (ప్రజా జ్యోతి)**

మండలంలోని ఖమ్మంపల్లి గ్రామం లో గామ చారిటబుల్ ట్రస్ట్ మంథని ముత్తారం మండల కో ఆర్డినేటర్ ఏకు సతీష్ ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా గ్రామ ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు ట్రస్ట్ లో సభ్యత్వం తీసుకున్నవారికి మాజీ ఎంపీటీసీ లు అల్లం తిరుపతి బండారి సుధాకర్ మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య ఎస్సి సెల్ డివిజన్ సెక్రటరీ మాట్ల రవి పాస్టర్ ఏకు శామ్యూల్ చేతులమీదుగా అందచేయడం జరిగింది అనంతరం మండల కో ఆర్డినేటర్ మాట్లాడుతూ గామ చారిటబుల్ ట్రస్ట్ సి ఈ ఓ కె దుర్గాప్రసాద్ పేదలకు సహాయం సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ట్రస్ట్ ను స్థాపించామని అన్నారు. గామా ట్రస్ట్ ద్వారా అనేక మంది పేద ప్రజలకు ఒక్కసారి ఆహారభృతి లో భాగంగా 500 రూపాయలు రుసుము చెల్లించి కె వై సి చేసుకున్నవారికి 9 నెలలు పాటు నిత్యావసర సరుకులు పంపిణి చేస్తారు జీవనభృతి లో భాగంగా 2000 రూపాయలు రుసుము చెల్లించి కె వై సి చేసుకున్న వారికీ ప్రతి నెల ట్రస్ట్ ద్వారా వారికీ 9నెలలు 1000 రూపాయలు నిత్యావసర సరుకులు పంపిణి చేస్తారు ఉద్యోగ భద్రత లో భాగంగా యువతీ యువకులకు ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ లో పని చేసుకునుటకు అవకాశం కలిపించబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లకు 9398371025 జిల్లా కో ఆర్డినేటర్ కె సరోజన ,9177170102 ఇ సతీష్ మండల కో ఆర్డినేటర్ ను సప్రదించగలరని తెలిపారు. ఈ సందర్భంగా గామా చారిటబుల్ ట్రస్ట్ సి ఈ ఓ కె దుర్గ ప్రసాద్ కు ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు రొడ్డ రమేష్ మడిపెల్లి దేవేందర్ మంథని సారయ్య మంథని వంశీ పంగ యశోద కోలుగూరి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి, మాదకద్రవ్యాలపై
# విద్యార్థులకు అవగాహన సదస్సు

**కోరుట్ల జులై 18 (ప్రజాజ్యోతి)**





జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ భవనంలో గురువారం అవోపా (ఆర్య వైశ్య ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్) ఆధ్వర్యంలో గంజాయి, మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఇ.కిరణ్ కుమార్,శ్వేతా లు హాజరయ్యారు. ఈ సందర్బంగా సిఐ సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావొద్దని తెలిపారు. అవసరాలకు మించి సెల్ ఫోన్లను వాడొద్దని సూచించారు. అంతే కాకుండా విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత స్థానానికి ఎదగాలని, తమ తల్లీ తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో, కాలనీల్లో ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని అన్నారు. మాదక ద్రవ్య మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్య వైశ్య సంఘ అధ్యకుడు మోటూరి రాజు, అవోప అధ్యకుడు కోటగిరి మహేష్, మీడియా ప్రతినిధి బూడికె శ్రీకాంత్, డివిజనల్ విద్యాధికారి గంగుల నరేశం, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, నీలి వాసవి, వినయ శ్రీ, ఆకుల రాజేష్, అవోప సభ్యులు, పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి
# పాలభిషేకం చేసిన రైతులు

- **వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్న యువత**
- **కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు**

**జమ్మికుంట, జూలై18( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసేందుకు గురువారం మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ నిధులు విడుదల చేసినందుకు ఇల్లందకుంట మండలంలోని గడ్డువానిపల్లి గ్రామంలో రైతులు పంట పొలాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు..ఈ సందర్భంగా రైతు గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి రైతులు తీసుకున్న ఋణంలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఆరు నెలల్లోనే ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీని అమలు చేయడం మా రైతుల యొక్క అదృష్టం అని అన్నారు..గతంలో ఉన్నటువంటి కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించి రుణమాఫీ పూర్తిగా చేయకుండా దశల వారిగా రుణమాఫీ చేసి రైతుల పై వడ్డీ భారం మోపారని గుర్తు చేశారు. ఆగస్టు 15 కు రుణమాఫీ చేస్తానని ఒక నెల ముందుగానే రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు..పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడి ఎక్కువయ్యి రైతు నష్టాల్లో ఉండడం వలన యువత వ్యవసాయం వైపు మక్కువ చూపలేకపోతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ రైతులకు అండగా నిలవడం వల్ల భవిష్యత్తులో యువత కూడా వ్యవసాయం వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని రైతులకు తమ పంటలకు గిట్టుబాటు ధర వస్తుందని భరోసా లభిస్తుందని దీనికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు .. ఈ కార్యక్రమంలో చింతల ఐలయ్య, గొర్ల సునీల్, సల్పుల సాయిలు, నవీన్, ఐలయ్య ఇతర రైతులు పాల్గొన్నారు..



# రుణమాఫీ తో రైతు కళ్ళల్లో ఆనందం





## ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దే
## రైతులకు అండగా గతంలో వైఎస్ఆర్, నేడు రేవంత్ రెడ్డి
## పంద్రాగస్టు వరకు 2 లక్షల పూర్తి రుణమాఫీ
## చిరుజల్లులతో దీవించిన వరుణుడు.
## నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్

**జమ్మికుంట, జూలై18( ప్రజా జ్యోతి):** వ్యవసాయం దండుగా అన్న నానుడు నుంచి వ్యవసాయం మే పండుగ అనే విధంగా, రైతు బాగుపడాలని ఆలోచించే ఒకే ఒక్క పార్టీ కాంగ్రెస్ అని,రైతుల కళ్ళల్లో ఆనందమే తమ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వొడితల ప్రణవ్ అన్నారు... ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ అమలుకు శ్రీకారం చుట్టి రైతు వేదికల లో రైతులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడనున్న నేపథ్యంలో హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి 100 మంది రైతులతో భారీ బైక్ ర్యాలీగా రైతు వేదికకు వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించే టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు...లక్ష లోపు రుణం తీసుకున్నరైతుల రుణాలను రుణమాఫీ కోసం ప్రభుత్వం 7 వేల కోట్లను రైతుల అకౌంట్లో జమ చేసిందని తెలిపారు.అనంతరం రైతులతో కలిసి స్వీట్లు పంచుతూ బాణాసంచా కాల్చి రైతులకు శుభాకాంక్షలు తెలిపారు..రాబోయే రోజుల్లో రైతు ప్రభుత్వం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు.దేశ,రాష్ట్ర చరిత్రలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఏకకాలంలో 31 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నామని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒకేసారి రుణమాఫీ జరుగుతుంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తప్ప ఏ ప్రభుత్వాలూ ఇలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోలేదని అన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ రైతుల పక్షాన, కాంగ్రెస్ పార్టీ నాయకుల పక్షాన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సోనియా గాంధీ,రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వాలు రైతులకు కన్నీళ్లు మిగిల్చగా రుణమాఫీ పేరుతో కాలయాపన చేసి పూర్తిగా రుణమాఫీ చేయకుండా బ్యాంకుల చుట్టూ తిప్పించుకున్నారని కానీ రేవంత్ రెడ్డి సర్కార్ రాగానే చెప్పిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నారని,రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఆగస్టు 15 లోపు పూర్తిగా రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నమని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అందరికీ చేస్తామని అన్నారు.గత ప్రభుత్వాలు 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిన అవన్నింటినీ అధిగమించి 7 నెలల్లో రైతులకు ఇచ్చిన మాట తప్పవద్దనే ఉద్దేశం కొద్దీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ఇటు రైతుల సంక్షేమాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ చూస్తుందని అన్నారు.ఇప్పటికే ఆరు గ్యారంటీల ద్వారా ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నామని రుణమాఫీ ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామని వారు అన్నారు.లక్ష వరకు ఉన్న రుణాలను గురువారం రోజు సాయంత్రం వరకు వారి అకౌంట్లో డబ్బులను ప్రభుత్వం వేస్తుందని,రెండవ విడుతలో లక్ష 50 వేల ఉన్న వరకు రుణాలను ఈ నెలాఖరు వరకు మాఫీ చేస్తామని,పంద్రాగస్టు వరకు రెండు లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పారు.రుణమాఫీకి సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత బ్యాంకు వెళ్లి అక్కడ తమ యొక్క సమస్యను పరిష్కారం చేసుకొనటానికి నోడల్ ఆఫీసర్ ఉంటాడని అక్కడ తమ యొక్క సమస్యను తీర్చుకోవాలని సూచించారు.రుణమాఫీ విషయంలో రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని అర్హులైన అందరికీ రుణమాఫీ వర్తిస్తుందని వొడితల ప్రణవ్ అన్నారు.



# రైతు సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం

## సీఎం చేతులమీదుగా జరిగిన రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమంలో
## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ



**సుల్తానాబాద్ జూలై 18 (ప్రజా జ్యోతి)** రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయం నుంచి శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రి వర్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్రంలోని పలు రైతుల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీడ్ బ్యాక్ స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాము అధికారంలోకి వచ్చిన 8 నెలల లోపు 2 లక్షల రూపాయలను ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తున్నామని, రెండవ విడతలో లక్షన్నర వరకు, మూడవ విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ పథకం వర్తింపజేస్తామని, రేషన్ కార్డు రుణమాఫీ పథకానికి ప్రామాణికం కాదని, 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ ను అసలు వడ్డీ కలిపి ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింప చేస్తామని సీఎం పేర్కొన్నారు. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.ఆదిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి సి.జగన్మోహన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టమొచ్చిన కనికరించని చిన్న బొంకూర్ ఆర్ఎంపి వైద్యులు

**సుల్తానాబాద్ జూలై 18 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలంలోని చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు సదానందం బ్రహ్మచారి ఇద్దరు ఆర్ఎంపి వైద్యులుగా పనిచేస్తున్న రాత్రి సమయంలో ఆపద ఉన్నదని వెళ్తే లేరని చెప్పించుకుంటున్నారని అదే గ్రామానికి చెందిన వరికిల్ల రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వరికిల్ల రాజయ్య మాట్లాడుతూ తాను అనారోగ్యంతో ఉండి రాత్రి బిపి తగ్గిపోవడంతో చిన్న బొంకూర్ ఆర్ఎంపీ వైద్యులు బ్రహ్మచారి ఇంటికి వెళ్ళగా లేరని చెప్పించడంతో అదే రాత్రి సుల్తానాబాద్ కు వచ్చి చికిత్స చేయించుకున్నానని ఇద్దరు ఆర్ఎంపి వైద్యులు ఉన్న ప్రాణాలు పోతున్నాయి అన్న కూడా కనీసం కనికరం చూపకుండా వైద్యం చేయడం లేదని వరికిల్ల రాజయ్య తెలిపారు. సదానందం బ్రహ్మచారి ఇద్దరు ఆర్ఎంపీ వైద్యులు కాకుండా మరో ఆర్.ఎం.పి వైద్యులు కిష్టంపేట నుండి వచ్చి నా కొన్ని రోజులకే ఆయనను ఇక్కడి నుండి పంపించారని వరికిల్ల రాజయ్య తెలిపారు. చిన్న బొంకూర్ ఆర్ఎంపీ వైద్యులు సదానందం బ్రహ్మచారీ ల పై చర్యలు తీసుకోవాలని వరికిల్ల రాజయ్య వేడుకున్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుతూ సీఎంకు పోస్టు కార్డుల ద్వారా వినతి

**ముస్తాబాద్ జూలై 18(ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులతో కలిసి చింతోజు బాలయ్య పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పోస్ట్ కార్డులను విద్యార్థులు పంపించారు. చింతోజు బాలయ్య మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ముస్తాబాద్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎన్నో పోరాటాలు చేశామని గత ప్రభుత్వానికి వినతులు సమర్పించామన్నారు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో నిరుపేద విద్యార్థులు తమ ఉన్నత విద్యను మధ్యలోనే నిలిపివేస్తున్నారని, ముస్తాబాద్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలకు కావలసిన అన్ని మౌలిక వస్తువులు ఉన్నాయని తెలిపారు.తక్షణమే 2024-25 సంవత్సరం డిగ్రీ కళాశాల మంజూరు చేసి తరగతులు ప్రారంభించాలని, డిగ్రీ కళాశాల ఏర్పాటు అయ్యేంతవరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు.



# పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## రైతు భరోసా సమావేశ ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** రైతు భరోసా స్కీంపై ప్రజాభిప్రాయ సేకరణకు రైతు భరోసా అమలుపై ఏర్పాటు చేసిన సబ్ కమిటీ బృందం శుక్రవారం పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సమావేశం జరగనున్న బొమ్మకల్ బైపాస్ లోని వీ కన్వెన్షన్ హాల్లో చేపట్టిన ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. వేదిక వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు చేశారు. సమావేశానికి హాజరుకానున్న రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులకు తగిన సీటింగ్ అరేంజ్మెంట్లు చేపట్టాలని ఆదేశించారు. దీంతోపాటు వీఐపీలు, ప్రెస్ వాళ్లకు లంచ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా పై ప్రజా సేకరణ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీలు ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని తెలిపారు. రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు పడకుండా అధికారులు తగిన చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ కే మహేశ్వర్, ఏడీఏ రణధీర్ రెడ్డి, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# వ్రాత పరీక్ష లేకుండా 2 వ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలి

**ఉద్యోగ భద్రత కల్పించి మాకు న్యాయం చేయాలి**
**వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా అధ్యక్షురాలు మధురిమ విజ్ఞప్తి**



**జగిత్యాల ప్రతినిధి : జూలై 18 ( ప్రజాజ్యోతి ) :** తెలంగాణ వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ఎన్ హెచ్ ఎం లో గత 17ఏళ్లుగా పనిచేస్తున్న 5600 మంది సెకండ్ ఏ ఎన్ ఎం లను గత ప్రభుత్వం పట్టించుకోలేదని మీరైనా మాకు న్యాయం చేసి మా ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను సెకండ్ ఏ ఎన్ ఎం ల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు గాండ్ల మధురిమ కోరారు. మొదటి ఏ ఎన్ ఎం లతో సమానంగా సుమారు 17 ఏళ్లుగా రెండవ ఏఎన్ ఎం లు పనిచేస్తున్న మమ్మల్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యులర్ చేయకుండా తీరని అన్యాయం చేసిందని ఇప్పటికైనా కాంగ్రెసు ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని మధురిమ ప్రభుత్వాన్ని కోరారు. ౘరువారం హైదరాబాద్ లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మధురిమ ఏఎన్ఎం లతో కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సైతం లేఖ రాశారు. ప్రజల ఆరోగ్యంతో పాటు అన్నిరకాల వ్యాధుల నిర్మూలనకు కృషి చేస్తున్న రెండవ ఏఎన్ఎం , యూపిహెచ్సి , కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 5600 వేల మంది ఏఎన్ఎం ల సమస్యలను పరిష్కారించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న మమ్మల్ని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈసందర్భంగా మధురిమ మాట్లాడుతూ గత ఏడాది జులై నెలలో విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి ఉద్యోగాలను పెంచి సీనియారిటీ ప్రకారం విడతల వారిగా రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏలాంటి రాత పరీక్షలు లేకుండా ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కుటుంబాలను వదిలి సేవలందిస్తే ఇతర డిపార్ట్మెంట్ లో పనిచేసిన వారిని రెగ్యులరైజ్ చేసి మమ్మల్ని గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఆరోగ్య శాఖలో కీలకంగా పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులరైజ్ చేసి రాష్ట్రంలోని సుమారు 6 వేల మందికి న్యాయం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మాకు ఉద్యోగ భద్రతను కల్పిస్తూ రాబోయే రోజుల్లో ప్రభుత్వం నియామకం చేసే 2 లక్షల ఉద్యోగాల్లో రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసి మాకు కుటుంబాలకు న్యాయం చేయాలని కోరినట్లు వివరించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారని మధురిమ వివరించారు. ఈ కార్యక్రమం లో పార్వతి, జ్యోతి, శైలజరానీ,అరుణ, ప్రియాంక,సుజాత, పద్మ, తన్వీర్,సత్యవతి, శ్యామల,సుజాత, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# రైతులతో సిఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా రైతులు, అధికారులు



**జగిత్యాల ప్రతినిధి : జూలై 18 ( ప్రజాజ్యోతి ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 500 కేంద్రాలలోని రైతు వేదికల వద్ద లి"రైతు నేస్తం" కార్యక్రమం మరియు రైతులతో పరస్పర చర్చలో జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలో రైతు వేదిక నుండి జిల్లా రైతులు పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులతో పరస్పరం మాట్లాడటానికి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు అధికారులు అన్నారు. అంతకుముందు రైతు వేదిక వద్ద రైతులు ముఖ్యమంత్రి రుణ మాఫీ చేసిన సందర్భంగా బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలో రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఆర్డీఓ ఆనంద్ కుమార్, వ్యవసాయ అధికారి వాణి, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, రైతు సంఘ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల కళ్ళలో ఆనందం చూడడమే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ వర్షం లో బైక్ ర్యాలీ**



**సుల్తానాబాద్ జూలై 18 (ప్రజా జ్యోతి)** అన్నదాతల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రజా ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు ,అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్ లు అన్నారు . రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం సంతోషమని, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని కొనియాడారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న అప్పుల ఊబి నుండి ఆశల సాగు క్షేత్రం వైపు నడిపించే ఒక బహత్తర సాహసం రైతు రుణమాఫీ పథకం అని అన్నారు. రైతన్నల కష్టాలు తీర్చడానికి అహర్నిశలు శ్రమిస్తున్న పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన ప్రభుత్వానికి రైతుల పక్షాన , కృతజ్ఞతలు తెలిపారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పట్టణంలోని శాస్త్రి నగర్ దేవాలయం నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి పురవీధుల గుండా బైక్ ర్యాలీ చేపట్టి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వీట్లు పంపిణీ చేశారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్లలో చేయని పని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవకముందే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దన్నాయక్ దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, పన్నాల రాములు చిలుక సతీష్, అమీర్ శెట్టి రాజలింగం, మేకల పోశం, రఫిక్, పులి వెంకటేశం ,చక్రధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఫీజ్ రీయింబర్స్ మెంట్ విడుదలకు చొరువ చూపాలని మంత్రి శ్రీధర్ బాబుకి విజ్ఞప్తి



ప్రజాజ్యోతి కరీంనగర్ టౌన్: రాష్ట్రం లో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజ్ రీయింబర్స్ మెంట్ నిధుల విడుదలకు చొరవ చూపాలని మంత్రి శ్రీధర్ బాబు గారికి మిస్టర్ క్వార్టర్స్ లో కలసి వినతి పత్రం సమర్పించారు.ఇటీవల జరిగిన ఇంజనీరింగ్ కళాశాలల సమావేశం లో పూర్తి స్థాయి బకాయిలు విడుదల చేస్తామని దానికి సంబంధించిన బాధ్యతలను మంత్రి శ్రీధర్ బాబు గారికి అప్పగించిన నేపథ్యం లో గురువారం మంత్రి నీ కలసి నిధులు త్వరగా విడుదల చేసి పెద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.దీనికి మంత్రి గారు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిధుల విడుదలకు చొరవ చూపిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు , రాచమల్ల రాజు , దొగ్గలి శ్రీధర్ లు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జీఎస్టీ అధికారులు

**వ్యాపార వాణిజ్య దుకాణా దారులకు సూచనలు**
**ముస్తాబాద్ జూలై 18(ప్రజాజ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని పలు దుకాణాలలో జిఎస్టి అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు.వారు విక్రయిస్తున్న సంబంధిత లావాదేవీల వివరాలను అడిగి తెలుసుకున్నారు.సంబంధిత జీఎస్టీ పత్రాలను పరిశీలించారు.జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. జీఎస్టీ అధికారులు దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న వాణిజ్య వ్యాపార సంస్థలకు చెందిన యజమానులు దుకాణాలు మూసివేయడం శోచనయంగా మారింది. ఈ సందర్భంగా జిఎస్టి అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజులపాటు జీఎస్టీ పై దుకాణ యదవలు అవగాహన కల్పించెందుకే ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 20 లక్షలకు పైబడిగా లావాదేవీలు నిర్వహించే వారికి జీఎస్టీ వర్తిస్తుందని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా వ్యాపార పన్నుల లైసెన్స్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఎలాంటి పొరపాట్లకు పోకుండా తప్పనిసరిగా ఆదాయపన్ను లైసెన్సు పొందాలని సూచించారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

# అందజేసిన సబ్బని వెంకట్

- **ప్రభుత్వం బాధితులకు పునరావాసం కల్పించాలి**
- **నష్టపోయిన కుటుంబాలకు లక్ష చొప్పున నష్టపరిహారం చెల్లించాలి**
- **వెంకట్ కి కృతజ్ఞతలు తెలిపిన చిరు వ్యాపారులు**




**జమ్మికుంట, జూలై18( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ పట్టణంలో 4రోజుల క్రితం అగ్ని ప్రమాదం సంభవించి పండ్ల దుకాణాలు ఇతర చిరు వ్యాపారుల షాప్స్ అగ్ని కి అహుతి అయ్యి వారి జీవనోపాధి దెబ్బ తినడంతో విషయం తెలుసుకున్న సామాజికవేత్త జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ సబ్బాని వెంకట్ భాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అదే రోజు ప్రకటించారు.. గురువారం ఉదయం హుజురాబాద్ పట్టణంలో బాధితులను స్వయంగా కలిసి వెంకట్ అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.. జరిగిన నష్టానికి ఎవరు చింతించవద్దని బాధితులకు అండగా ఉంటానని ఒక్కొక్కరికి 5వేల చెక్కును అందించారు.. అంతే కాక రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి లక్ష రూపాయల నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తానని, గతంలో మాదిరిగా వ్యాపారాలను యదేచ్ఛగా నిర్వహించడానికి మళ్లీ షాపుల నిర్మాణానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్థానని బాధితులకు హామీ ఇచ్చారు..మొత్తం 31 మంది బాధితులు ఉండగా... ఒక్కొక్కరికి 5000 చొప్పున 1లక్ష55 వేల రూపాయలను వెంకట్ వ్యక్తిగతంగా అందించి ఏ పదవి లేకున్నా ప్రజల కోసం పాటుపడే వెంకట్ స్వభావాన్ని చూసి పట్టణ ప్రజలు పదవులు లేకుండానే ఇంత సేవా దృక్పథంతో ముందుగా వచ్చి సేవ చేస్తున్నాడని, భవిష్యత్ లో పదవులు అధికారం వస్తే నిరుపేదలకు, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉందని, చిరు వ్యాపారులకు జరిగిన నష్టాన్ని తెలుసుకొని హైదరాబాద్ నుండి వచ్చి తమకు ఆర్థిక సహాయం చేసిన సబ్బని వెంకట్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# రైతుల గురించి ఆలోచించేదే కాంగ్రెస్ ప్రభుత్వం : ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



**జగిత్యాల ప్రతినిధి : జులై 18 ( ప్రజాజ్యోతి ) :** రైతుల గురించి ఆలోచించేది కేవలం కాంగ్5 ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర రైతాంగానికి 1 లక్ష రూపాయాల రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తున్న సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం నుండి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీగా వెల్లి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ , సిఎం రేవంత్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మాజీమంత్రి ,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ , మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి లు చిత్ర పటాలకు కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నెల ముందుగానేరైతులకు రుణమాఫీ అమలు చేస్తూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. ఈ పథకం ఫస్ట్ ఫేసులో లక్ష రూపాయల రుణాలను మాఫీ చేశారన్నారు. అన్నం పెట్టే రైతులను అప్పుల ఊబి నుండి ఆశల సాగు వైపు నడిపించేందుకే ఈ రైతు రుణమాఫీ పథకం అమలు చేయడం జరిగిందన్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి రైతుకు మేలు జరగాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఇది తెలంగాణ చరిత్రలో రైతు సంక్షేమ అధ్యయనంగా నిలిచి పోతుందన్నారు. రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ ,ఇందిరమ్మ ఇండ్ల, గురించి ఇప్పటికే చెప్పుకుంటున్నారని లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు గుర్తు చేశారు. దేశంలో అందరి కన్నా ఎక్కువ కష్టపడేది రైతే అని చెబుతూ వాళ్ళు పండించడం మానేస్తే మనకి చివరికి అన్నము కూడా దొరకదని, అలాంటి రైతులను గౌరవించాలల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, ముస్కు ఎల్లారెడ్డి,కళ్లెపెల్లి దుర్గయ్య, కొత్త మోహన్, బండ శంకర్, గాజుల రాజేందర్,రమేష్ బాబు, రాధకిషన్, అంకతి గంగాధర్, జున్ను రాజేందర్,అల్లాల రమేష్ రావు, నేహల్,గుండా మధు,పరిక్షిత్ రెడ్డి, కౌన్సిలర్ నక్క జీవన్, హనుమండ్ల జయశ్రీ రఘు, ముంజల రఘువీర్ గౌడ్, ఎన్నం మదూకర్ రెడ్డి,రాజేష్,బొల్లి శేఖర్, పిప్పరి అనిత, గంగం రెడ్డి, కొప్పెర వెంకట్ రెడ్డి, నారాయణ రెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ రైతు రుణమాఫీ మార్గదర్శకాలు రైతుల పాలిట దుర్మార్గ దర్శకాలు

**బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు కొట్టే మురళీకృష్ణ**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట విడుదల చేసిన మార్గదర్శకాలు రైతుల పాలిట దుర్మార్గ దర్శకాలుగా మారాయని బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు కొట్టే మురళీకృష్ణ ఓ పత్రిక ప్రకటనలో అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతు రుణమాఫీ అని ఇప్పుడు మాత్రం కేవలం పంట రుణమాఫీ చేస్తామని అది కూడా మూడు విడుదలగా చేస్తాం మనం రైతులను వంచించడమే. మార్గదర్శకాల పేరుతో పెట్టిన కొరివిలు చూసి తెలంగాణ రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ మార్గదర్శకాలను వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఎందుకు చెప్పలేదు రైతులను మభ్యపెట్టి ఆనాడు అధికారంలోకి వచ్చి ఈరోజు రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతు రుణమాఫీ ని పంట రుణమాఫీ చేసి... ఆ పంట రుణమాఫీ కూడా డెడ్లైన్లు పెట్టి కటాఫ్ డేట్లు పెట్టి సగం మంది రైతులను నట్టేట ముంచుతున్నారు. రుణమాఫీలో కౌలు రైతుల ప్రస్తావనే లేదు వాళ్లు40 శాతం మంది ఉన్నారు. చిన్న సన్నకారు రైతులు మహిళల పుస్తెలతాడు పెట్టి బ్యాంకుల్లో గోల్డ్ రుణాలు తెచ్చుకున్నారు. గోల్డ్ లోను ఈ మార్గదర్శకాల్లో లేకపోవడంతో మరికొంతమంది రైతులు తీవ్ర నష్ట పోయే పరిస్థితి ఉంది. రీ షెడ్యూలింగ్ చేయబడ్డ లోన్లను కూడా ఎత్తివేయడంతో సుమారు 50% కు పైగా రుణమాఫీలో కోతలు పడి రైతులు రుణమాఫీ కాక ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఓరుగల్లు సభలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేస్తా అని చెప్పి డిక్లరేషన్ పెట్టిన విధంగా ఈ మార్గదర్శకాలను పక్కకు పెట్టి అన్ని రకాల రైతు రుణమాఫీలను చేయాలి. గత నెలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు ముందు కూడా తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాలకు వెళ్లినప్పుడు ఆయా జిల్లాల్లో ఉన్న ఆరాధ్య దైవాలు దేవుళ్ళ గుల్ల మీద ఒట్టు వేసి మరి చెప్పావు రైతు రుణ మాఫీ చేస్తానని కానీ మాట తప్పి ఇప్పుడు కేవలం పంట రుణమాఫీ చేయడము దేవుళ్లను రైతులను అవమానించడమే.. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసినటువంటి మార్గదర్శనాలు రైతుల రుణమాఫీ ఎగవేయడానికి సహాయపడే దుర్మార్గదర్శకాలుగా ఉన్నాయి తప్ప రుణమాఫీ కొరకులా లేవని... ఇవాళ తెలంగాణ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని బీజేపీ సీనియర్ నేత కొట్టె మురళీకృష్ణ అన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ గారు, నాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తక్షణం రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి హామీ ఇచ్చి ఇవ్వాలా అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ కాదు కేవలం పంట రుణమాఫీ అంటూ తప్పించుకోవడం రైతులను వెన్నుపోటుపోడవడం కాదా అని ఇవాళ తెలంగాణ సమాజం ప్రశ్నిస్తుంది. ఈ పంట రుణమాఫీ కూడా 2018 డిసెంబర్ నుంచి 23 డిసెంబర్ కట్ ఆఫ్ డేట్ అంటూ సగం మంది రైతులకు రుణమాఫీ చేయకుండా కట్ ఆఫ్ చేస్తా ఉన్నారు. సగం మంది రైతులకు ఎగ్గొట్టడానికి ఈ కటాఫ్ డేట్ ని ఎంచుకున్నారు. ఇప్పుడు మీరు చెబుతున్న నిబంధనలు ఓరుగల్లు సభలో ఎందుకు ప్రస్తావించలేదని మేము అడుగుతున్నాం. రుణమాఫీలో కౌలు రైతుల ప్రస్తావనే లేదు. తెలంగాణ రైతులలో 37.5% మంది కౌలు రైతులు ఉన్నట్టు వివిధ నివేదికలు చెబుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం లెక్కల ప్రకారమే 17.5% మంది కౌలు రైతులు ఉన్నారు. కౌలు రైతులకు ఎలాంటి భూమికి సంబంధించిన పత్రాలు ఉండవు కాబట్టి వాళ్లుతన మహిళలకు చెందినటువంటి పుస్తెలతాల్లు, మంగళ సూత్రాలు బ్యాంకులో కుదవబెట్టి గోల్డ్ లోన్ తెచ్చుకుంటున్నారు. ఇవాళ గోల్డ్ లోన్లకు రుణమాఫీ వర్తించదు అని చెప్పడం ద్వారా కౌలు రైతులకు మీరు ఏ సందేశం ఇవ్వదలుచుకున్నారు అని అడుగుతున్నాం. పంటలు పండక, గిట్టుబాటు ధరలు రాక అప్పుల పాలైనటువంటి రైతుల క్రాప్ లోన్లు ఎన్ పి ఏలు గా మారినప్పుడు అవి రీ షెడ్యూల్ కి గురైనై. ఆ విధంగా నిజంగా ఆపదలో ఉన్నటువంటి రైతుల లోన్లు మాత్రమే రీ షెడ్యూల్ చేయబడుతాయి రీ షెడ్యూల్ చేసిన లోన్లకు రుణమాఫీ వర్తించదు అంటూ గోల్డ్ లోన్ తీసుకున్న రైతులకు రుణమాఫీ తీసుకున్నటువంటి రీ షెడ్యూల్ చేస్తున్నటువంటి రైతులకు రుణమాఫీ వర్తించదని చెప్పడం వాళ్ళ గుండెల్లో కాంగ్రెస్ బాకును దించడం కాదా అని మేము అడుగుతున్నాం. రైతుల పైప్ లైన్లకు, బోరుబావులకు బావులు తవ్వుకోవడానికి తీసుకున్నటువంటి రుణాలు మాఫీ చెయము అని చెప్పడం రైతులను వెన్నుపోటు పోడవడం కాదా రేవంత్ రెడ్డి గారు సమాధానం చెప్పాలి.



మీరు విడుదల చేసినటువంటి మార్గదర్శకాలు రైతు రుణమాఫీకి మార్గదర్శకాలుగా లేవు. రుణమాఫీని ఎన్ని రకాలుగా పక్క మార్గం పట్టించాలో చూపించే దూర్మార్గదర్శకాలుగా ఉన్నాయి అని దుయ్యాబట్టారు. రైతులను కలబోసి వాళ్లకు మేలు చేసే మార్గదర్శకాలుగా లేవు. రైతులను వడబోసి మీరు ఇచ్చినటువంటి హామీ నుంచి పలాయనం చిత్తగించేటువంటి మార్గదర్శకాలుగా ఉన్నాయి. ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులు బ్యాంకులకు చెల్లించవలసినటువంటి రుణాలలో కేవలం 20 శాతం కూడా మాఫీ చేయడం లేదు కట్ ఆఫ్ డేట్ల పేరు మీద కొందరిని కట్ ఆఫ్ చేస్తివి. రేషన్ కార్డు పేరు మీద విడిగా నివసిస్తున్నటువంటి కొడుకులకు రుణమాఫీ ఎగ్గొడితివి అట్లా కొంతమందిని కట్ ఆఫ్ చేస్తివి. ఇవాళ గోల్డ్ లోన్ మాఫీ చేయడం లేదు అని చెప్పడం ద్వారా 37 శాతం మంది రైతులకు రుణమాఫీ అందదు అని వాళ్ళను కట్ ఆఫ్ చేస్తివి. రీ షెడ్యూల్ రుణాలకు వర్తించదు అంటూ మరి కొంతమందిని మినహాయిసస్తివి. బావులు పైపులైన్లు బోరుబావులకు లోన్లు తీసుకున్న వాటికి వర్తించదు అంటూ మరి కొంతమందిని మినహాయిస్తివి. అందరుపోను మాఫీ చేసేది ఎవరికీ అని ఇవాళ బీజేపీ ప్రశ్నిస్తుంది. ఈ గవర్నమెంట్ జీవో ద్వారా విడుదల చేసినటువంటి దుర్మార్గ దర్శనాలతో తెలంగాణలో ఉన్నటువంటి 20 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ జరిగేటువంటి పరిస్థితి లేదు. ఇవాళ గ్యారెంటీ ల పేరుతోనే రైతు డిక్లరేషన్ పేరుతోని , సోనియమ్మ రాజ్యం పేరుతోని మీరు ఇచ్చినటువంటి హామీలు నీటి మూటలు అని తేలిపోయింది. ఇవాళ రేవంత్ రెడ్డి కొడంగల్ లో పూజ్యులు సంతు సేవాలాల్ మహారాజు పేరు మీద ప్రమాణం చేసిండు. పార్లమెంట్ ఎన్నికల పర్యటనలో బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రం మీద ప్రమాణం చేసిండు. తెలంగాణలో ఎక్కడికి పోతే అక్కడ కనిపించిన దేవుళ్ళ మీద ప్రమాణం చేసి రైతులను నమ్మించి ఇవాళ మాట తప్పి రైతుల గొంతు కోస్తా ఉన్నాడు సీఎం రేవంత్ రెడ్డి. ఎన్నికలు దాటేదాకాఒక మాట, దాటాక మరో మాట ఊసరవెల్లిల మారుస్తున్నాడని అన్నారు. సీఎం తీరు రైతుల పట్ల ఏరు దాటే దాకా ఓడ మల్లన్న ఏరు దాటినాక బోడ మల్లన్న అని అన్నట్లుగా ఉందని అన్నారు. ఎన్నికలు దాటేదాకా రైతుల రుణమాఫీ చేస్తా అని చెప్పి ఇవాళ కండిషన్ల మీద కండిషన్లు పెట్టి కేవలం 20 శాతం మంది రైతులకు కూడా అమలు చేయలేన టు వంటి తూతూ మంత్రంగా నామ్ కే వాస్తేగా మార్గదర్శకాలు విడుదల చేసి చేతులు దులుపుకున్నాడు. ఇవి కూడా క్షేత్రస్థాయిలో అమలు అయితాయనే నమ్మకం లేదు. ఇవాళ కేవలం ప్రభుత్వ బ్యాంకులు సహకార సంఘాలు ఇచ్చినటు వంటి రుణాలు మాత్రమే మాఫీ చేస్తాం ఐసిఐసిఐ, హెచ్డిఎఫ్సి, యాక్సిస్ తదితర బ్యాంకులు ఇచ్చినటువంటి రుణాలను మేము మాఫీ చేయము అని చెప్పడం రేవంత్ రెడ్డి గారికే చెల్లుతుంది. ఈ తిరకాసు కు అర్థం ఏమిటో ఇప్పటివరకు ఏ ప్రభుత్వ అధికారి ఏ కాంగ్రెస్ నాయకుడు వివరించలేకపోయాడు. రేవంత్ రెడ్డి గారు పెట్టినటువంటి నిబంధనలు అన్నీ కూడా రైతు రుణమాఫీ హామీ నుంచి పలాయనం చితగించడానికి అని ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలని చెప్పి మేము అడుగుతున్నము అని బీజేపీ సీనియర్ నేత కొట్టె మురళీకృష్ణ అన్నారు..

# ఏకకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**



ఏకకాలంలో రూ.2 లక్షల రూపాయలు రైతు రుణ మాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాలాభిషేకం అనంతరం మాట్లాడుతూ ఒకేసారి ముప్పైఒక్కవేల రూపాయల రుణాలను మాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు.వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ రైతులకు ఇచ్చిన హామీని అమలు పరచి చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిది అని కోమటిరెడ్డి అన్నారు.ఇప్పటికే వివిధ సంక్షేమ పథకాల ద్వారా దాదాపు ముప్పైవేల కోట్లరూపాయల వరకు ప్రజలకు అందాయని,ఈ రుణమాఫీ ద్వారా ఇంకొక ముప్పై వేల రూపాయలు అందుతున్నాయని మొత్తంగా ఆరు నెలల పాలనలో అరవై వేల కోట్ల రూపాయలు ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడం చాలా గొప్ప విషయమని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, ఆకారపు భాస్కర్ రెడ్డి,అబ్దుల్ రెహమాన్,ఖమ్రొద్దిన్,కుర్ర పోచయ్య, షబానా మహమ్మద్,ఊరడి లత,ముల్కల కవిత,జ్యోతి రెడ్డి,మెతుకు కాంతయ్య, హసీనా,పెద్దిగారి తిరుపతి,కీర్తి కుమార్,మూల రవీందర్ రెడ్డి,మూల జైపాల్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దాసరి నర్సింహ రెడ్డి,మాసుంఖాన్,అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో సిపిఐ నాయకులు అరెస్ట్

**గోదావరిఖని , జులై 18 (ప్రజాజ్యోతి)**




హైదరాబాదులో సిపిఐ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర పిలుపు మేరకు గురువారం హైదరాబాద్ లో రాజ్ భవన్ ముట్టడి కి బయలుదేరిన పార్టీ,కార్మిక సంఘం నాయకులను హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.కొంతమంది నాయకులను ముషీరాబాద్, మరి కొంత మంది నాయకులను ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూఅక్రమ అరెస్టు లకు భయపడేది లేదని తేల్చి చెప్పారు.ఏఐటియుసి ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా బొగ్గు గనుల వేలాన్ని విరమించుకోవాలని, తెలంగాణ లో ఉన్న నూతన బొగ్గు గనులను సింగరేణి కి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆర్జీవన్ లో ఎలక్ట్రిషన్ ఫిట్టర్ పోస్టులకు కౌన్సిలింగ్

**గోదావరిఖని , జులై 18 (ప్రజాజ్యోతి)**

అర్.జి.1 ఏరియా కు సంబంధించి ఫిట్టర్ ఎలక్ట్రీషియన్ సర్ఫెస్ (ఉపరితల) కు సంబంధించి (ఏరియా వర్క్ షాప్, జిడి కే ఓసి5, సీ.ఎస్.పీ, ఎక్స్ ప్లోరేషన్ డిపార్ట్ మెంట్) కౌన్సిలింగ్ నిర్వహించారు. గురువారం గోదావరిఖని ఆర్ జీవన్ జీఎం కార్యాలయంలో జరిగిన ఈ కౌన్సిలింగ్ కు ఫిట్టర్ కు గానూ 12 మంది, ఎలక్ట్రీషియన్ కూ గానూ 9 మంది హాజరయ్యారు.ఎస్. ఓ. టు జి. ఏం రాం మోహన్, పర్సనల్ ఎజీఎం లక్ష్మి నారాయణ,ఏ జీఎం ఐ.ఈ డి ఆంజనేయులు, సీనియర్ పీఓ హనుమంత రావు, సీనియర్ అసిస్టెంట్ తాటికొండ శేషు కుమార్ ఆధ్వర్యంలో ఈ కౌన్సెలింగ్ నిర్వహించారు.సీనియారిటీ ప్రాతిపదికన పూర్తి పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు వారు తెలిపారు.



# ఆశాలకు పనిభారం తగ్గించి జాబ్ చార్ట్ ఇవ్వాలి

**ఫిక్స్ డ్ వేతనం 18వేలు నిర్ణయించాలి**

**సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన డిమాండ్**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు వెళ్లకుండా ఆశాలను అడ్డుకున్న పోలీసులు**

**జగిత్యాల ప్రతినిధి : జూలై 18 ( ప్రజాజ్యోతి ) :**

ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించి జాబ్ చార్ట్ ఇవ్వాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ఎదుట ఆశా కార్యకర్తల 23 రకాల డిమాండ్లను నెరవేర్చాలని నిరసనలో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయనికి సీఐటీయూ నేత సులోచన నేతృత్వంలో,ఆశ వర్కర్ల జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు ఆత్మకూరి లత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన ఆశాలను అక్కడికి వెళ్లి నిరసన తెలుపకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వకుండా వెళ్ళేదిలేదని ఆశాలు పట్టుబట్టడంతో జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ పోలీస్ సిబ్బంది కలుగజేసుకుని కార్యాలయానికి కొంత దూరంలో తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే పీఏ కు ఇప్పించారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ గ్రామాలల్లో ఆశాలతోనే ప్రభుత్వం అన్నిరకాల సర్వేలు చేయిస్తూ సరైన జీతాలు చెల్లించడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపర్చాలన్నారు. ఆశాలకు సరైన జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కో0టున్నారని సులోచన మండిపడ్డారు. చనిపోయిన ఆశాలకు 50 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాలు, ఆరోగ్య శాఖ కమిషన్ ఆశాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సులోచన హెచ్చరించారు. ఆశ వర్కర్స్




యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆత్మకూరి లత మాట్లాడుతూ మాపై పని భారం మోపి ఫిక్స్ డ్ వేతనం చెల్లించడంలేదని పేర్కొన్నారు. 18వేల ఫిక్స్ డ్ వేతనం చెల్లించి పనిభారం తగించాలన్నారు. గ్రామాల్లో ప్రతి పనీ మేమే చేయాల్సి వస్తుందని ,కానీ సరైన వేతనం చెల్లించకపోవడం బాధాకరమన్నారు. 23 రకాల డిమాండ్లను నెరవేర్చాలని లేకుంటే ఉద్యమానికి వెనుకడుగు వేసేదిలేదన్నారు. సంఘం నాయకురాలు జయలక్ష్మి మాట్లాడుతూ ఆశాలంటే చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పసూతి, ఇతర కేసులు ఆసుపత్రులకు తీసుకెల్లి మేమే దగ్గరుండి చేయిస్తున్న మాకు గుర్తింపు లేదని బాధ వ్యక్తంచేశారు. ఆదివారం తో పాటు పండుగలకు సెలవులు లేవని ఆశా వర్కర్ల పరిస్థితి దయనీయంగా ఉందని వెంటనే హామీలను నెరవేర్చాలని జయలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయికంటి దివ్య, జీవ లక్ష్మీ, లావణ్య, వసంత, భాగ్యలక్ష్మి, జయ, ప్రేమలత, మంజుల, సంధ్య, రూప తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

ఓదెల - కొలనూరు రోడ్డు మార్గం, ఓదెలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెద్దరాతుపల్లి గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రదేశం, రెడ్డి గార్డెన్స్ ను కలెక్టర్ పరిశీలించారు. పెద్దపెల్లి జిల్లాలో జూలై 19న శు క్రవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో కూడిన మంత్రుల బృందం పర్యటించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఉదయం హెలికాప్టర్ ద్వారా మంత్రుల బృందం పెద్దపల్లి లోని ఓదెల మండలం కొల నూరు గ్రామానికి చేరుకుంటారని, ఓదెల కొలనూరు మధ్య నిర్మించిన రోడ్డును, కొలనురు గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రుల బృందం ప్రారంభిస్తుందని తెలిపారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పెద్దరాతుపల్లి గ్రామంలో నిర్మించతల పెట్టిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులకు మంత్రుల బృందం శంకుస్థాపన



చేస్తుందని, రెడ్డి గార్డెన్స్ లో ఆయిల్ పామ్ రైతులతో మంత్రుల బృందం భేటి జరుగుతుందని అన్నారు. అనంతరం మంత్రుల బృందం రైతు భరోసా సమావేశానికి హాజరయ్యేందు కు కరీంనగర్ బయలుదేరి వెళతారని పేర్కొన్నారు. జిల్లాలో మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి బ్యాంకింగ్, అగ్రికల్చర్ అధికారులతో సమీక్షా

**జగిత్యాల ప్రతినిధి : జులై 18 ( ప్రజాజ్యోతి ) :**

జగిత్యాల కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో ప్రభుత్వ, ప్రవేట్ బ్యాంకింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే ప్రభుత్వం క్రాప్ లోన్ రుణమాఫీకి సంబంధించి రుణం తీసుకున్న వారికి రుణమాఫీ వర్తింపచేయాలని, ప్రతి కుటుంబానికి ఒక్కరు మాత్రమే అర్హులని ప్రభుత్వం జి.ఓ జారీ చేసిందని, విధి విధానాలు తప్పక పాటించాలని నిర్లక్ష్యం వహించరాదని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. 67 జి.ఓ క్రాప్ లోన్ కట్ఆఫ్ డేట్ లోపు ఉన్న ప్రతి రైతులకు రుణ మాఫీ కచ్చితంగా అమలు చేయాలని కోరారు. రైతులలో ప్రధానంగా కొందరు ఈ-%ఎఎష% కానీ వారు ఉన్నారని, వారికి కూడా ఇబ్బంది కలగకుండా ఈ-%ఎఎష% చేయించాలని కోరారు.



మహిళా శక్తి క్యాంటీ న్లు కూడా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మన జిల్లాలో 300 మంది లబ్ధిదారులు రుణాలు రిజెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆదేశించారు. అలాగే రైతు మిత్ర, కౌలు రైతు అర్హులు కాదాని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో జడ్పీ డిప్యూటీ సీఈఓ రఘువరన్, ఎల్.డి.యం. రాం కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వాణి, %ఱ=ఱా% సంపత్ రావు, బ్యాంక్ అధికారులు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకర్లు నిబంధనలు పాటించాలి..

**రైతు ఇబ్బందులు పడకుండా చూడాలి..**

**జిల్లాలో 35,686 రైతు కుటుంబాలకు రుణమాఫీ కింద 194.64 కోట్లు జమ**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో సమన్వయ సమావేశం**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**




రైతు రుణమాఫీ అంశంలో బ్యాంకర్లు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం కరీంనగర్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రైతు రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీకి సంబంధించిన అంశాలపై బ్యాంకర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 35,686 రైతు కుటుంబాలకు సంబంధించిన 37,745 బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం 194.64 కోట్లు జమ చేయనుందని తెలిపారు. రేషన్ కార్డును కేవలం రైతు కుటుంబాల గుర్తింపు కోసమే ప్రభుత్వం తీసుకుంటున్నదని చెప్పారు. రైతు కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని రైతు రుణమాఫీని వర్తింపజేస్తుందని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బ్యాంకర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా బ్యాంకుల్లో రైతుల అనుమానాలను నివృత్తి చేసేందుకు ఎంక్వయిరీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతులతో మర్యాదగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా సిబ్బంది సమాధానాలు ఇవ్వవద్దని సూచించారు. లేనిపోని అపోహలు సృష్టించేలా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. కలెక్టరేట్లో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాల యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రుణమాఫీ పై రైతుల అనుమానాలను వృత్తి కల్పించేందుకు, సూచనలు, సలహాలు అందించేందుకు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అధికారులు సైతం రైతులకు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు అందించాలని చెప్పారు. రైతుల రద్దీ ఏర్పడనున్న దృష్ట్యా బ్యాంకుల్లో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎల్డిఎం ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి బత్తుల శ్రీనివాస్, కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణ రావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

## మండల అధ్యక్షుడు ప్రవీణ్ (టోనీ)

**తంగళ్ళపల్లి జూలై 18 (ప్రజా జ్యోతి)**

రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ (టోని) అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాడూరు చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రైతులకు స్వీట్లు తినిపిస్తూ.. బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నాయకుడని, రైతుల కష్టసుఖాలు చూసిన వ్యక్తిగా రైతుల బాధలు తెలిసి.. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయాలని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఇప్పుడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నారని వెల్లడించారు. వారి నిర్ణయంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ రుణమాఫీ చేస్తానని అలాగే పొడిగిస్తూ.. రైతులను అప్పులపాలు చేశారని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు రాజులుగా విరాజిల్లుతారని ఆనందం వ్యక్తంచేశారు. అనంతరం తాడూర్ రైతు వేదిక వద్దకు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నేరెల్ల నర్సింగం గౌడ్, రైతు సెల్ అధ్యక్షుడు పొన్నం పర్శరాములు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీ చేయడంపై ఖనిలో హర్షం

**గోదావరిఖని , జులై 18 (ప్రజాజ్యోతి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పంట రుణమాఫీ చేయడం పై గోదావరిఖనిలో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. గురువారం స్థానిక ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చారు.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం రైతన్నలకు ఏక కాలంలో వడ్డీతో కలిపి రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం అభినందనీయమన్నారు.ఎలాంటి సమస్యలు లేకుండా ఉత్సాహంగా వ్యవసాయం చేసుకోవాలని ప్రభుత్వం ఆలోచించిందని,అందుకే ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయాన్ని తీసుకున్నారని ,రైతులను రాజులను చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు.జిల్లా వ్యాప్తంగా రైతు వేదికలలో రైతు రుణమాఫీ సంబరాలు చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్,పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్, మహంకాళి స్వామి, కొలిపాక మల్లయ్య సుజాత, దీటి బాలరాజు, పెద్దెల్లి ప్రకాష్, మారేల్లి రాజిరెడ్డి, ఎండి ముస్తఫా, నాయిని ఓదెల యాదవ్, కొప్పుల శంకర్, పాతపల్లి ఎల్లయ్య, బొమ్మక రాజేష్,



సింహాచలం,గట్ల రమేష్, చుక్కల శ్రీనివాస్, దాసరి సాంబమూర్తి, ఫజల్, గుమ్మడి రవి, దూళికట్ట సతీష్, మాల మధు, గుండేటి రాజేష్, అల్లి శంకర్, నజీమ్, ఉదయ్, దాసరి విజయ్, ఉల్లంగుల రమేష్, ఆసిఫ్ పాషా, దేవేందర్ రెడ్డి, కుడిదల శివ, గడ్డం శ్రీనివాస్, గజబింకార్ బాబు, మారంగుల రమేష్, ఎండి యాకూబ్, ఆడేపు రవి, హనుమ సత్యనారాయణ, ఆడెపు శంకర్, కలవల రంజిత్, పూసల సతీష్, పూసాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఓ సి2 కార్మికుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**గోదావరిఖని , జులై 18 (ప్రజాజ్యోతి)**



ఆర్‌-3 ఓ సి పి 2 ప్రమాదం లో మృతిచెందిన సింగరేణి కార్మికుల కుటుంబ సభ్యులను రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాకూర్ మక్కాన్ సింగ్ పరామర్శించారు.పరామర్శించారు. గురువారం సింగరేణి ఏరియా హాస్పిటల్ లో మినిమం వేజ్ బోర్డు చైర్మెన్ జనక్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు శ్రీను బాబు తో కలిసి కార్మికుల మృతదేహాలను సందర్శించారు.బాధిత కుటుంబాలను కలిసి వారిని ఓదార్చారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదం జరిగి కార్మికుల మృతి చెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తన భద్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా కట్టుదిట్టమైన చర్యలు






**రైతు రుణమాఫీపై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి / సుల్తానాబాద్ జూలై 18 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని, ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ సూచించారు.వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డీసీబీ పూల్ కు వచ్చే రుణ మాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయవచ్చు రుణమాఫీ పథకంపై రైతులు ఫిర్యాదులను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీకి సంబంధించి వచ్చే ప్రతి ఫిర్యాదు జాబితా రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీకి సంబంధించి జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సజావుగా ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న సాగు పనులపై కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. క్రాప్ బుకింగ్ ప్రక్రియపై వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పూర్తిస్థాయిలో బుకింగ్ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. నాట్లు వేసేందుకు అవసరమైన మేర ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, మండల స్థాయిలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు భీమా పథకం క్రింద సంబంధిత రైతు కుటుంబాలకు పది రోజుల కంటే ఆలస్యం కాకుండా లబ్ధి చేకూరేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రుణమాఫీ టోల్ ఫ్రీ నెంబర్ 18005995459 ను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎల్.డి.ఎం.వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రివేళ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి**



సుల్తానాబాద్ జూలై 18 (ప్రజా జ్యోతి) రాత్రివేళ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు సుల్తానాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో లో గురువారం మండలంలో ఉన్న ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ డ్రైవర్ల తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సుల్తానాబాద్ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ మానేరు వాగు పరివాహ ప్రాంతాల నుండి రాత్రివేళల అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇసుక ట్రాక్టర్ యజమానులకు డ్రైవర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్ ఏఎస్ఐ తిరుపతి తో పాటు ట్రాక్టర్ ఓనర్లు డ్రైవర్లు పాల్గొన్నారు

# మోర్తాడ్ రైతు వేదికలో రుణమాఫి సంబరాలు

**మోర్తాడ్ జులై 18 ప్రజా జ్యోతి ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న రుణమాఫి కార్యక్రమ ప్రారంభోత్సవ వేడుకలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. వెయ్యి మంది రైతులు, కాంగ్రెస్ పార్టి ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలతో మోర్తాడ్ బస్టాండ్ నుండి రైతు భవనం వద్దకు ర్యాలీగా వెళ్ళారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. రైతు భవనం వద్ద ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లొ రైతులతో కలసి పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది. తాజాగా ఆగస్టులోపే మూడు దశల్లో రుణమాఫీ పూర్తి చేస్తామని ప్రతి రైతుకు రుణ విముక్తి కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తుశుద్ధి ఉందని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫి ఇప్పటి వరకు దేశంలో ఏ ప్రభుత్వం చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసం చేసి గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా ఒక్కొక్కటిగా సరిద్దిద్దుకుంటూ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫి చేయడానికి సిద్ధమయ్యారని ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతుల గుండెల్లో చిరకాలం నిలిచి పోతుందని అన్నారు. ఎన్నికల సమయంలో రెండు లక్షల రుణమాఫి చేస్తామని చెప్పామని ఇచ్చినా మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు అని అన్నారు. మొదటి దశలో నియోజకవర్గంలో 7600 మంది లక్షలోపు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. నెల ఆఖరికి 1,50,000 రూపాయల వరకు రుణమాఫి ఆగష్టు 15 లోపు 2 లక్షల రుణమాఫి జరుగుతుందని అన్నారు. ప్రతీ రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫి జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రుణవిముక్తి చెయడమే కాకుండా రానున్న రోజుల్లో పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు సంతోషంగా ఉంటారని వ్యవసాయం పండగ అవుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, తహసీల్దార్ సత్య నారాయణ.ఎం.పి.డి.ఓ. ఏఈఓలు. శ్రీ లత, మోహన్, మహేష్, రంజిత్. రైతులు, కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు. లబ్ధిపొందిన రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.